క్లుప్తంగా

మరమ్మతు పనుల పరిశీలన



పైపులైన్ మరమ్మతు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): తాగునీటి పైపు లైన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని బీజేఆర్ చౌరస్తాలో జరుగుతున్న తాగునీటి పైపులైన్ మరమ్మతులను ఆయన పరిశీలించారు. ప్రజలు తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

మొక్కజొన్న పంటపై అవగాహన

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని మాచాపూర్‌లో మొక్కజొన్న పంటలను మంగళవారం శాస్త్రవేత్తలు మల్లయ్య, శ్రావణి, అనూష సందర్శించారు. అనంతరం రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం జొన్న పిండి దశలో ఉందని, మొక్కజొన్నలో వడలు తెగులు గమనించినట్లు పేర్కొన్నారు. వడలు తెగులు సోకిన మొక్కజొన్న మధ్య భాగాలు కుళ్లి నలుపుగా మారడంతోపాటు మొక్క కింది భాగం నుంచి ఎండిపోతుందన్నారు.

తొగుట(దుబ్బాక): మండలంలోని ఘనపురంలో మొక్కజొన్న పంటను శాస్త్రవేత్తలు మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో రాజేంద్ర నగర్ మొక్కజొన్న పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ మల్లయ్య, అనూష, శ్రావణి, తోర్నాల శాస్త్రవేత్త డాక్టర్ పల్లవి పాల్గొన్నారు.

అవినీతిపరులకు శిక్ష తప్పదు

చిన్నకోడూరు(సిద్దిపేట): కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపరులకు శిక్ష తప్పదని డీసీసీ కార్యదర్శి మీసం నాగరాజు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై పీసీ ఘోష్ నివేదికను ప్రభుత్వం సీబీఐకి ఇచ్చిందన్నారు. త్వరలోనే అవినీతిపరులు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. ప్రభుత్వం అవినీతిపై సీబీఐకి విచారణకు ఆదేశిస్తే బీఆర్‌ఎస్ నాయకులు ధర్నాలు చేయడం సిగ్గు చేటన్నారు. నాయకులు గణేష్, మహేందర్ రెడ్డి, సంపత్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



జెండా ఆవిష్కరణలో కాంగ్రెస్ నాయకులు

ములుగు(గజ్వేల్): కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్త, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనీల్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొట్యాలలో మంగళవారం ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు హన్మయ్యతో కలిసి కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లేష్‌యాదవ్, బాబు, ప్రవీణ్‌రెడ్డి, కృష్ణ, ఆంజనేయులు, యాదగిరి, లావణ్య, నర్సింలు, రవి, కుమార్, జహంగీర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంవీఐను కలిసిన టీపీఎస్‌ఏ ప్రతినిధులు



ఎంవీఐ శంకర్‌నారాయణను సన్మానిస్తున్న టీపీఎస్‌ఏ ప్రతినిధులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట: తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు మంగళవారం మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌నారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భగవాన్ రెడ్డి, రజినీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తామన్నారు. అధికారులను కలిసిన వారిలో టీపీఎస్‌ఏ ప్రతినిధులు హనుమంత రెడ్డి, సంపత్, లింగ, కిరణ్ కుమార్, మహేశ్వర్ రెడ్డి, సంతోష్, రమేష్ తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని జీపీ కార్మికుల ధర్నా

కొండపాక(గజ్వేల్): సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు అమ్ముల బాల్‌నర్సయ్య మాట్లాడుతూ జీఓ నంబర్ 1ని సవరిస్తూ కనీస వేతనాలను చెల్లించాలన్నారు. అనంతరం ఎంపీడీఓ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింలు, కొమురయ్య, శ్రీనివాస్, రాజు, సుధాకర్, మల్లేశం, లక్ష్మి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నిరసన వెల్లువ

- జిల్లా వ్యాప్తంగా భగ్గుమన్న పార్టీ శ్రేణులు
- సీబీఐ విచారణ నిలిపివేయాలని డిమాండ్
- సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు



చిన్నకోడూరు: రాస్తారోకో చేపట్టిన బీఆర్‌ఎస్ నాయకులు

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తుందని బీఆర్‌ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. ఈ మేరకు జిల్లావ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. ఇందులో భాగంగానే కేసీఆర్, హరీశ్‌రావుపై సీబీఐ విచారణ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. ఈ మేరకు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీలను దహనం చేశారు. కేసీఆర్, హరీశ్‌రావులపై జరుగుతున్న కుట్రను ఖండించాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు నీళ్లు ఇచ్చినందుకు సీబీఐ విచారణ వేస్తున్నారా? అని బీఆర్‌ఎస్ నేతలు ప్రశ్నించారు.



నంగునూరు: సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీని దహనం చేస్తున్న నాయకులు



కోహెడ: అంబేద్కర్ చౌరస్తాలో ధర్నాచేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



సిద్దిపేట బస్టాండ్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



బెజ్జంకి: అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లింగమూర్తి



చిన్నకోడూరు: క్రీడాకారులతో అధికారులు

హుస్నాబాద్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మనీల పాల్గొన్నారు.

గెలుపోటములు సహజం..

తొగుట(దుబ్బాక): క్రీడల్లో గెలుపోటములు సహజమని ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ క్రీడలను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నర్సయ్య పాల్గొన్నారు.

బెజ్జంకి మోడల్ స్కూల్‌లో..

బెజ్జంకి(సిద్దిపేట): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎస్‌ఐ సౌజన్య సూచించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 69వ స్కూల్ గేమ్స్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహాలక్ష్మి, హెచ్‌ఎంలు శ్రీరాములు, గోపికృష్ణ, ప్రిన్సిపాల్ సంగీత, పీడీ పాల్గొన్నారు.

క్రీడలతో ఆరోగ్యం

మద్దూరు(హుస్నాబాద్): క్రీడలతో మానసిక ఆరోగ్యమని తహసీల్దార్ రహీం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలల్లో క్రీడలను ఆయన ప్రారంభించారు.

చదువుతోపాటు క్రీడలు అవసరం

చిన్నకోడూరు(సిద్దిపేట): విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని తహసీల్దార్ సలీమ్, ఎంఈఓ యాదవరెడ్డి, ఎస్‌ఐ సైఫ్ అలీ పేర్కొన్నారు.

అట్టహాసంగా టీఎల్‌ఎం మేళా

వర్గల్(గజ్వేల్): విద్యాబోధన అర్థవంతంగా ఉంటేనే విద్యార్థులు సులువుగా నేర్చుకుంటారని ఎంఈఓ సునీత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ వేదికగా మండల స్థాయి టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరగౌడ్, కనకరాజు, కృష్ణసౌజన్య పాల్గొన్నారు.

టీఎల్‌ఎంల అద్భుత ప్రదర్శనలు

కొండపాక(గజ్వేల్): మండలంలోని దుద్దెడలో గల ఓ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈఓ శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రదర్శనలు తిలకిస్తున్న ఎంఈఓ సునీత

గ్రామాలు పచ్చదనంతో నిండాలి

అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్

అక్కన్నపేట(హుస్నాబాద్): గ్రామాలు పచ్చదనంతో నిండాలని అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్టు కింద రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను మంగళవారం పరిశీలించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ జయదేవ్ ఆర్య, ఎంపీడీఓ భానోతు జయరాం, ఎంపీఓ మోహన్‌నాయక్, ఉపాధి హామీ ఏపీఓ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి మాలోతు నిర్మల, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ ఉమేష్, నాయకులు పొంద్రాల దామోదర్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి పాల్గొన్నారు.

మిమిక్రీ రమేష్‌కు సన్మానం



రమేష్‌ను సన్మానిస్తున్న కవులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లాకు చెందిన ప్రముఖ మిమిక్రీ, వెంట్రిలాక్విజం, మ్యాజిక్ కళాకారుడు రమేష్‌కు ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఇటీవల గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. ఈ మేరకు జిల్లా కేంద్రానికి చెందిన కవులు మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కవులు రాజమౌళి, రాజేశం, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, కనకయ్య, అశోక్, రాజయ్య ఉన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



హుస్నాబాద్: మొక్క నాటుతున్న ప్రిన్సిపాల్ లలిత

హుస్నాబాద్: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లలిత అన్నారు. మంగళవారం కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి కర్ణాకర్, అధ్యాపకులు రవీందర్, సదానందం, లక్ష్మయ్య, స్వరూప ఉన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి..

అక్కన్నపేట(హుస్నాబాద్): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీఓ భానోతు జయరాం సూచించారు. మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవాన్ని ఉద్యమంలా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ బంధువుకు ఆత్మీయ నివాళి

మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆయన చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. రైతు బాంధవుడు, పేదల పెన్నిధి, విద్యా, వైద్య, ఆరోగ్య సంక్షేమ రంగంలో రాజశేఖర్‌రెడ్డి పేరు మరువలేనిదన్నారు. నేటికి వైఎస్సార్ చూపిన మార్గదర్శనం ఆచరణీయమని నాయకులు గుర్తు చేసుకున్నారు.



ప్రశాంత్‌నగర్: వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మద్దూరు: వైఎస్సార్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



గజ్వేల్‌రూరల్: నివాళులర్పిస్తున్న టీపీసీసీ ప్రచార కార్యదర్శి యాదగిరి, మల్లారెడ్డి

తీరని యూరియా కష్టాలు

యూరియా కోసం రైతులకు కష్టాలు తప్పడం లేదు. ఉదయం నుంచి క్యూలో నిల్చుంటున్నామని రైతులు వాపోతున్నారు. వారం రోజులుగా వ్యవసాయ పనులు మానుకొని ఉదయం నుంచి పడిగాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. కాగా, పలు ప్రాంతాల్లో యూరియా కోసం రైతులు భారీ సంఖ్యలో తరలిరావడంతో పోలీసులు బందోబస్తు నడుమ వ్యవసాయ అధికారులు యూరియాను పంపిణీ చేశారు.



చేర్యాల: రైతు వేదిక వద్ద బారులు తీరిన రైతులు



మద్దూరు: యూరియా కోసం రేబర్తి సొసైటీ గోదాం వద్ద గుమిగూడిన రైతులు



కోహెడ: ఫ్యాక్స్ కార్యాలయం ఎదుట క్యూలో ఉన్న రైతులు



వర్గల్: క్యూలో నిల్చున్న రైతులు

పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దు

జెడ్పీ డిప్యూటీ సీఈఓ భాగ్యలక్ష్మి

బెజ్జంకి(సిద్దిపేట): వర్షా కాలంలో సీజనల్ వ్యాధుల నిర్మూలనపై చేపట్టే పారిశుద్ధ్య పనుల్లో అప్రమత్తంగా ఉండాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ భాగ్యలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి సూచించారు. మండలంలోని రేగులపల్లె, చిలాపూర్, చిలాపూర్ పల్లెలను మంగళవారం సందర్శించారు.

అప్రమత్తంగా ఉండాలి..

సిద్దిపేటరూరల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీ డీఓ మురళీధర్‌శర్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాఘవాపూర్‌లో నిర్వహించిన డ్రైడే ను పరిశీలించారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

దుబ్బాక: పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమవుతాయని మున్సిపల్ కమిషనర్ కల్యాణం రమేష్ కుమార్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ 3వ వార్డులో డ్రైడేలో పాల్గొన్నారు.

పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని గురువన్నపేటలో పంచాయతీ కార్యదర్శి కరుణాకర్ గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.



సిద్దిపేటరూరల్: డ్రైడేను పరిశీలిస్తున్న డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: డీఈఓ

సిద్దిపేటరూరల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణరావుపేట మండల పరిధిలోని జక్కాపూర్‌లో డ్రైడేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ రావు, కార్యదర్శి నర్సింహాచారి పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

హుస్నాబాద్: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని 20వ వార్డులో పర్యటించారు.

వినాయకా.. నమోస్తుతే!

వినాయక నవరాత్రోత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం వినాయక మండపాల వద్ద భక్తులు కుంకుమార్చనలు, పండ్లు, ప్రసాదాలను స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదాలు అందించారు.



ఆదర్శనగర్‌లో కుంకుమార్చనలో మహిళలు



సిద్దిపేట రూరల్: గుర్రాలగొందిలో..

సంక్షిప్త వార్తలు

◆ నేడు ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

జగదేవపూర్(గజ్వేల్): మండల కేంద్రంలోని మాస్టర్ మైండ్ పాఠశాలలో బుధవారం మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు ఉంటాయని ఎంఈఓ మాధవరెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు క్రీడలు ప్రారంభమవుతాయని, తొలి రోజు బాలికలకు, రెండో రోజు బాలురులకు పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.

◆ నార్కోటిక్ డాగ్స్ తనిఖీలు

చిన్నకోడూరు(సిద్దిపేట): మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం నాశనమవుతుందని ఎస్‌ఐ సైఫ్ అలీ అన్నారు. మంగళవారం గంజాయి, మత్తు పదార్థాల నివారణపై నార్కోటిక్ డాగ్స్ ద్వారా తనిఖీలు నిర్వహించారు. మత్తు పదార్థాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు.

◆ మల్లేశం సేవలు అభినందనీయం

తొగుట(దుబ్బాక): విద్యుత్ కార్మికుడు మల్లేశం సేవలు అభినందనీయమని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి వెంకట్రావుపేట తుంగ చెర్వులో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వరద ఉధృతంగా ప్రవహిస్తున్న క్రమంలో మల్లేశం చెరువులోకి దిగి విద్యుత్ పునరుద్ధరించాడు. దీంతో మంగళవారం ఆయనను గ్రామస్తులు సన్మానించారు.

◆ ఆర్థిక సాయం అందజేత

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని లింగారెడ్డిపల్లికి చెందిన ఆటో డ్రైవర్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు మంగళవారం ఆటో యూనియన్ సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ. 30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కరుణాకర్, కృష్ణ, రాజు, మహేష్, రాములు, షకీల్ పాల్గొన్నారు.

◆ ఓటరు జాబితా విడుదల

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీఓ భానోతు జయరాం ఆధ్వర్యంలో తుది ఓటర్ల జాబితా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ జాబితాను కార్యాలయంలోని నోటీస్ బోర్డుపై ఉంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా 35,552 ఓటర్లు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సూపరింటెండెంట్ శంకరయ్య, ఉపాధి హామీ ఏపీఓ ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ శంకర్, టెక్నికల్ అసిస్టెంట్ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

◆ రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా కేంద్రంలో మంగళవారం యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులపై దాడి చేసిన పోలీస్ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా కార్యదర్శి కొలిమి మల్లేశం అన్నారు. యూరియా కోసం వచ్చిన రైతులపై దాడి చేయడం సరికాదన్నారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారి రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు.

◆ పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

సిద్దిపేటకమాన్: పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజులు వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలంటూ స్థానిక బస్టాండ్ చౌరస్తాలో మంగళవారం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో విష్ణు, జశ్వంత్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఘనంగా నవరాత్రోత్సవాలు

దుబ్బాకటౌన్: పట్టణంలో వినాయక నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం పట్టణంలోని మిత్ర యూత్ ఆధ్వర్యంలో గణనాతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.

◆ విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని గండిపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న కొలపాక నర్సింగరావుతో పాటు హెచ్‌ఎం, ఉపాధ్యాయుల బృందం కలిసి దాదాపుగా రూ.35 వేల విలువైన క్రీడా దుస్తులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ గుగులోతు రంగనాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామవరం కాంప్లెక్స్ హెచ్‌ఎం శైలజ, చంద్రశేఖర్, నూనావత్ జబ్బర్‌సింగ్, వేముల మహేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

◆ ముత్యం రెడ్డి సేవలు మరువలేనివి

తొగుట(దుబ్బాక): దివంగత మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం రాంపూర్, తుక్కాపూర్, మెట్టు సమీపంలోని ముత్యంరెడ్డి విగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జీ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు విజయ్‌రెడ్డి, రాంరెడ్డి, నాయకులు రవీందర్, పోశయ్య, మహిపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, నర్సింలుగౌడ్ పాల్గొన్నారు.

◆ రోగులకు పండ్లు పంపిణీ..

దుబ్బాకటౌన్: దివంగత మాజీ మంత్రి ముత్యం రెడ్డి సేవలు మరువలేనివని రాయపోల్ మండల కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. మంగళవారం ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో సుధాకర్, కనకయ్య, కృష్ణ గౌడ్, కిష్టరెడ్డి, యాదిరెడ్డి, తదితరులు ఉన్నారు.

◆ ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు

సిద్దిపేటకమాన్: చిన్నకోడురు మండలం మాచాపూర్‌లోని భూ వివాదం విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని సిటిజన్ రైట్స్ కౌన్సిల్ ఛైర్మెన్ శివచంద్రం, బాధితుడు తిరుపతిరెడ్డి తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సీఆర్‌సీ సభ్యులు రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

◆ హామీల అమలులో సర్కార్ విఫలం

సిద్దిపేటజోన్: ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శంకర్ విమర్శించారు. ఈ మేరకు మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రారెడ్డి, భాస్కర్, సురేందర్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఉత్సాహంగా 'ఏక్ పేడ్ మాకే నామ్'

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా విద్యా శాఖ ఆదేశాల మేరకు మంగళవారం చేపట్టిన 'ఏక్ పేడ్ మాకే నామ్'లో విద్యార్థులు ఉత్సాహంగా మొక్కలు నాటారు. ఈ మేరకు మాతృ మూర్తిపై ప్రేమ, గౌరవం పెరుగుతుందని ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

◆ అప్రమత్తంగా ఉండాలి

గజ్వేల్‌రూరల్: విద్యార్థులు అపరిచితులపై అప్రమత్తంగా ఉండాలని సీఐ రవికుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని బాలికల ఎడ్యుకేషన్ హబ్ ఆవరణలో గల తెలంగాణ మోడల్‌స్కూల్‌లో మంగళవారం విద్యార్థినులకు షీటీం విధులు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ యాదగిరి, హెడ్ కానిస్టేబుల్ జగన్మోహన్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.